ఉచితము
ఒక మహారాజుగారి సొత్తులో ఒక సాధువుచే యివ్వబడిన గోలు టాలిస్‌మన్ (గవర్నమెంటు రిజిస్టర్డు) ఏవ్యాధినైనను తిప్పకపోకుండ రోకళ్లలను యీడేర్చును జాబులు యింగ్లీషులో వ్రాయుడ. 8(2-150)
ANAND SWAMI,
P B 61, Lahore

ఆంధ్రపత్రిక.

కావలెను
విద్దలకు, జ్యుపడినవారికి పనికివచ్చు పేరొందిన మా యింకియన్ బాల్మే "సాసన-ప్లస్" అమ్ముటకు యేజంట్లు, స్టాకిస్టులు కావలెను
J SMITH & CO,
Ayurvedic Chemists,
Dacca (Bengal)

The Andhra Patrika, Madras. } Regd No 1118. Vol 32 TUESDAY. 17th July, 1945. No. 90 వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

"ఇంకనూ నిర్బంధంలో ఉన్న కాంగ్రెస్‌వారిని విడుదలచేయాలి"

శాసనసభల ఎన్నికలు ఈ సంవత్సరం జరుగవు

ముస్లిం లీగు కోరిక: కాంగ్రెసు కోరిక

(స్వకీయ విలేఖరి)

సిమ్లా, జూలై 13 వెంటనే శాసనసభల ఎన్నికలు జరిపించవలసినదని ముస్లిం లీగు వర్కింగుకమిటీ ఇండియా గవర్నమెంటును కోరుచూ ఒక తీర్మానం చేసింది ఇండియాలోని ముసల్మానుల తరఫున ప్రాతినిధ్యం వహించగల సంస్థ ముస్లిం లీగు ఒక్కటే అని ఎన్నికలలో ముస్లిం లీగు ఋజువు చేయవలసియున్నది కనుక శాసనసభల ఎన్నికలను శీఘ్రంగా జరిపించవలెనని ముస్లిం లీగు కోరుచున్నది ఈ తీర్మానము వేవెలు ప్రభువు త్వరలోనే అంధజేయబడును. ఎన్నికల విషయమై ఇప్పుడా వచ్చించవలెననని సిమ్లా సభా సంధానమునకు వేవెలు తన సభా కార్యక్రమములో నమోదు చేసియుండెను కాని, యిప్పుడు సిమ్లాసభ విఫలమైనది గనుక, ఇక ఎన్నికల విషయమై చర్చించవలసిన అగత్యములేదు.

జాతీయశాసనసభల ఎన్నికలు జరుపుటకు 1946 సం॥ నవంబరువరకు వీలులేదని రాష్ట్రీయ ప్రభుత్వములు తమ అభిప్రాయములను తెలియజేసినవి కనుక యీ సంవత్సరములో రాష్ట్రీయ శాసనసభల ఎన్నికలు జరుగవు స్టేటుకౌన్సిలు ఎన్నికలు జరుపుటకు వోటర్ల జాబితాలు ఇంకా అసమగ్రంగా ఉన్నాయి కనుక స్టేటు కౌన్సిలు ఎన్నికలుకూడా యిప్పుడు జరుగనేరవు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు మాత్రము యీయేడు జరుపవచ్చును కాని, యీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు మాత్రము జరిపినంవల్ల కాంగ్రెసుసభ్యులనూ ముస్లిం లీగునూ దేశంలో తమకుగల పలుకుబడిని ఋజువుచేయుటకు సాధ్యపడునా యనే విషయము సందేహాస్పదము.

ముస్లిలీగుధోరణి మారింది

ముస్లిలీగులో చాలా పట్టుదలగా మాట్లాడే ఒక ప్రముఖుడు ఇలా అన్నాడు

ఇటువంటి తీర్మానమును విడనాడుకో కూడదు అన్నిపార్టీలవారు సమాధానానికి రావాలి. పాకిస్తాను కావాలని భారత దేశంలోని మహమ్మదీయులు కోరేయెడల వారి స్వయం నిర్ణయానుసారంగా పాకిస్తాను ఏర్పాటుచేస్తామనే గ్యారంటీ బ్రిటిష్‌వారు యివ్వాలని ముస్లింలీగు 1943 సం॥ లో ఢిల్లీలో తీర్మానించింది కాని, ఆ స్వయంనిర్ణయ గ్యారంటీకోసం మేమిప్పుడు పట్టుదల వహించడంలేదు. ఇదే విధంగా యితర పార్టీలవారుకూడా కొంతవరకు తమ పట్టింపులను వదులుకొని సమాధానానికి రావాలి అన్నారు.

దీనినిబట్టిచూస్తే సిమ్లా సభవల్ల కార్యసాఫల్యం ఉంటుందని తోస్తోంది

వైస్రాయికి కాంగ్రెస్ అధ్యక్షుని లేఖ

లార్డ్ వేవెల్ సుముఖంగానే ఉన్నాడని మౌలానా ఆజాద్ భావం

నేషనల్ ప్లానింగ్‌కమిటీని పునరుద్ధరించే సంకల్పం

సిమ్లా, జులై 15 "ఇప్పటికీ ఇంకా కారాగారములందున్న కాంగ్రెస్‌వాదుల విడుదల విషయమై వైస్రాయితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచున్నాను. ఆత్రంతో ఫలితముల కెదురుచూచుచున్నాను" అని రాష్ట్రపతి మౌలానా ఆజాద్ యునైటెడ్ ప్రెస్ విలేఖరికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్‌వ్యూలో తెలిపినారు.

'పరస్పర విశ్వాసము, సమరసభావమూ ఏర్పరచుటకు కాంగ్రెసువారి సందర్శనము ముఖ్యంగా అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యులను, విడుదల చేయాలి అనీ కాంగ్రెసుసంఘం పైగల నిషేధాన్ని తొలగించవలెననీ వైస్రాయికి తెలియజేసినాను" అని కూడా రాష్ట్రపతి ప్రకటించినారు

కృషిఫలితం ఎలా వుంటుందో చెప్పలేము కాని, వేవెల్ సుముఖంగానే ఉన్నట్లు భావించుతూ ఉన్నానని ఆజాద్ అన్నారు రాష్ట్రపతి ఇంకా ఇలా చెప్పినారు

"ఇంటర్‌వ్యూ లప్పుడేమి ఉత్తర ప్రత్యుత్తరాలలో నేమి, ముస్లింలుకూడా కాంగ్రెసు ఇప్పటి సహకార, సహాయ ధోరణినే అనుసరించునట్లు చూడవలసిందిగా లార్డ్ వేవెల్ కోరినారు."

సిమ్లాసభ వైఫల్యాన్ని గురించి రాష్ట్రపతి ఇలా చెప్పినారు సాంఘికపద్ధతిని సిమ్లాసభను ఏర్పాటుచేయడం చాలా పెద్ద తప్పు. దేశంలో ఇప్పటున్న సాంఘిక పరిస్థితికి బ్రిటిషుప్రభుత్వం కొంతబాధ్యత వహించవలసి ఉన్నది ప్రతిష్టంభనమును పరిష్కరించవలెననే ఉద్దేశ్యం బ్రిటిషు ప్రభుత్వానికి నిజంగాఉంటే మార్గంలో ఆటంకాలను ఏర్పరచేపక్షంయెడ గట్టిచర్య తీసుకొనడంకంటె వేరు గత్యంతరంలేదు ప్రస్తుతం బ్రిటిష్‌ప్రభుత్వం అనుసరించిన విధానము పరిస్థితులను మరింత క్లిష్టమొనర్చి పరిస్కారమును మరింతకష్టముచేసినది బ్రిటిషుప్రభుత్వం అంతబలంగాలేదనీ, చంచల మనస్సు కలిగిఉన్నదనీ ముస్లింలీగ్ గ్రహించింది. తాను చాలా బలంగా ఉన్నాననుకొని ఈ విధానాన్ని అనుసరించింది

"కాంగ్రెస్ వైఖరి సహాయకరంగా ఉంటుందని వైస్రాయికి తెలిపినాను. కాంగ్రెస్ ఆవిధంగానే ప్రథమంలో నిర్ణయించుకొన్నది"

కాంగ్రెస్ ఏమైనా నిర్మాణాత్మకమైన సూచనలు చేయనున్నదా అన్న ప్రశ్నకు ఆజాద్ ఇలా చెప్పినారు "నెలటనే నాకేమీ దారి కన్పించలేదు కార్యవర్గం ఈ రోజున పరిస్థితులను పరిశీలిస్తుంది. మార్పులను గమనిస్తూ అవసరమని తోచినప్పుడు కాంగ్రెస్ దారి చూపుతుంది

"నేషనల్ ప్లానింగ్ కమిటీ చాలా ఉపయోగకరమైనదని చేసింది. కాని ఆధునిక నివేదికను తయారు చేయడానికి ముందే నాయకులను అరెస్టుచేసినారు ఆ సంఘమును కాంగ్రెస్ పునరుద్ధరించనున్నాము పడుతున్నది"

ఆత్మబలమిచ్చేది భగవత్ప్రార్థన

మహాత్మునకు అన్నంకంటె దైవధ్యానం ఎక్కువైనది

సిమ్లా, జూలై 14 "శరీరపోషణమునకు ఆహారము ఎంత అవసరమో అంతకంటె ఎక్కువ ఆత్మబలమునకు దైవప్రార్థన అవసరమైనది. శరీరారోగ్యమును కాపాడుకొనుటకు ఒకొక్కప్పుడు అన్నము తినుట మానివేసి ఉపవాసములు చేయవలసి వస్తుంది కాని, దైవప్రార్థనను ఎప్పటికన్నీ మానివేయనక్కరలేదు విధిలమైపోయెడి శరీరమునకు ఆహారం సమకూర్చుచున్న మనము, అనశ్వరమైన శాశ్వతమైన ఆత్మకు కావలసిన ఆహారమును అత్యంతముఖ్యంగా సమకూర్చవలసి యున్నది అటువంటి ఆత్మపోషకశక్తి దైవధ్యానంలో ఉన్నది. ప్రార్థనఅంటే త్రికరణశుద్ధిగా భగవంతునిసేవించుటయే" ప్రార్థనావశ్యకతనుగూర్చి నొక్కి వక్కాణించుటకు గల కారణమేమని యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి పైలేంద్రనాథ చటోపాధ్యాయగారు మహాత్ముని ప్రశ్నింపగా పైరీతిగా ఆయన సమాధానమిచ్చెను

ప్రశ్న —మీరు మీ సుముఖమును ఆద్దములో ఎందుకు చూచుకొనరు?

జవాబు —నాదగ్గర పరిచారిందరూ నా ముఖము చూస్తూనే ఉన్నారు కనుక నేను అద్దమును చూచుకోవలసిన అగత్యమేమిటి?

ప్రశ్న —మీరు దట్టమైన రజాయి పక్కకు ఎందుకు పోకూడదు?

జవాబు — భారతదేశములో కోట్ల కొలదిగానున్న పేదవారితో పాటుగా జీవించవలెనని నేను సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తాను

"భారతదేశం సర్వస్వతంత్రరాజ్యం కావాలి"

"ప్రపంచ స్వేచ్ఛా, శాంతి, భద్రతల రక్షణకు దోహదమిచ్చే స్థానం మాదేశానికీ వుండాలి"

శాన్‌ఫ్రాన్సిస్కో సభ శాంతి ప్రణాళికపై కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ తీర్మానం

వివిధ వలసరాజ్య ప్రజల స్వాతంత్ర్యాన్ని విస్పష్టంగా గుర్తించడం అవసరమని సూచన

సిమ్లా, జులై 15 శాన్ ఫ్రాన్సిస్కో మహాసభలో తీర్మానించిన శాంతి ప్రణాళికను గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈ క్రింది తీర్మానంచేసింది

"శాంతి భద్రతల రక్షణకూ ప్రజల స్వయం నిర్ణయాధికారాన్నీ, సమానహక్కులనూ ఆధారంగా పెట్టుకొని విభిన్న రాజ్యాల మధ్య స్నేహసంబంధాల అభివృద్ధికి దోహదంచేసే అంతర్జాతీయ వ్యవస్థను ఏర్పాటుచేయడానికి మిత్రరాజ్యాలు జరిపిన కృషిని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ హర్షిస్తున్నది ఈ విషయంలో శాన్ ఫ్రాన్సిస్కో మహాసభ కృషిని ప్రశంసిస్తున్నప్పటికీ, ప్రపంచ సంస్థను దేనిని నిర్మించాలనుకున్నప్పటికి అట్టి సంస్థను నేటి నిజపరిస్థితులతో సంసంగం లుండేటం అవసరమని మేము అభిప్రాయపడుచున్నాము శాన్ ఫ్రాన్సిస్కో మహాసభ తయారుచేసిన శాంతిప్రణాళికలో చిన్నరాజ్యాలకు ప్రయోజనకరమైన స్థానం ఇవ్వనందుకు వర్కింగ్ కమిటీ విచారపడుచున్నది

సర్వసత్తాకాలను తామే చలాయించేటట్లుగా, తమ అదుపాజ్ఞలలో పనిచేసేటట్లుగా పెద్ద రాజ్యాలవారు అంతర్జాతీయ శాంతి వ్యవస్థను తయారుచేయ బూనుకున్నారు తాము నిర్ణయించిన న్యాయసూత్రాలు తమకే వర్తించని ధోరణిలో ఈ పెద్దరాజ్యాలు తమకు ఉన్న తమ స్థానాన్ని సృష్టించుకున్నవి ఈ అగ్రరాజ్యాలు ప్రపంచంలో తమ స్థానాన్ని తాము బలపరుచుకున్నవి లేమ ఆటీనంలో వున్న వలస రాజ్యాలనుగాని, పరతంత్ర రాజ్యప్రజల నోళ్లుకొట్ట తాము చలాయిస్తున్న ప్రత్యేకాధికారాలనుగాని వదులుకొనే సూచనలు గాని ఈ అగ్రరాజ్యాలు ఎక్కడా కనబడచలేదు. ఏదైనా తగాదా ఏర్పడినప్పుడు ఈ అగ్రరాజ్యాలకు ఆ తగాదాలతో ఏ విధమైన ప్రత్యక్ష సంబంధమూ లేని పక్షంలో మాత్రమే కొత్తగా నిర్మించబూనుకున్న అంతర్జాతీయ సంస్థ జయప్రదంగా పని చేయడానికి వీలున్నట్లు శాంతి ప్రణాళిక వల్ల వ్యక్తమవుతున్నది అంతర్జాతీయ తగాదాలలో సర్వసాధారణంగా ఈఅగ్రరాజ్యాలకు ఏకోవిధమైన సంబంధం వుండే తీరుతుంది ఈ విధంగా సంబంధం వున్నప్పుడు, ఒక అగ్రరాజ్యం తన "వీటో" అధికారాన్ని ప్రయోగించి అంతర్జాతీయ ఈ సంస్థ ఏవిధమైన చర్యతీసుకొనకుండా అడ్డుపడడానికి వీలున్నది

అస్వతంత్రరాజ్యభాగాల విషయమై ఈ శాంతిప్రణాళికలో పొందుపరచిన మాటలు అస్పష్టంగానూ, అసంతృప్తికరంగానూ వున్నవి ఇదివరలో జాతిసమితి అనుసరించిన పాతకూండేటరీ పద్ధతికంటే ఈ కొత్తసూచనలు ఏమంత మెరుగుగా లేవు. పాతకూండేటరీ విధానం ఘోరంగా విఫలమైన విషయం తెలిసినదే

ధర్మకర్తృత్వ సమస్యను గురించి శాన్ ఫ్రాన్సిస్కో సభలో జరిగినచర్చ 'ప్రపంచస్వాతంత్ర్యం' అనేపదాన్ని ఉపయోగించడానికి వీల్లేదని కొన్నిరాజ్యాలు తెచ్చిన తీవ్ర ఆక్షేపణలు వీనిబట్టి, సామ్రాజ్యరాజ్యాలు యథాప్రకారం పనిచేస్తున్నప్పనీ, వలసరాజ్యాలను తమకిందనే వుంచుకొనివానిపై దాడిచేసి సాగిస్తుపనీ నిదర్శనపూర్వకంగా తెలుస్తున్నది

అంతర్జాతీయ వ్యవస్థలో వలసరాజ్యాల జాతీయ స్వాతంత్ర్యాన్ని స్పష్టంగా, సమగ్రంగా గుర్తించడం అవసరమనీ, ఆ విధంగా గుర్తిస్తేనేగాని, శాన్ ఫ్రాన్సిస్కో నిర్దేశాలు, లక్ష్యాలు విశదం కావనీ, తద్వారాగాని సిద్ధిశాంతికి పునాదులు ఏర్పడవనీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అభిప్రాయపడుచున్నది

శాన్ ఫ్రాన్సిస్కో మహాసభకు భారతదేశంనుంచి వెళ్లిన ప్రతినిధులు ఈదేశంలో

(2 వ పేజీ చూడుము)

అజాద్ ఆరోగ్యం వేవెల్ ప్రత్యేకశ్రద్ధ

మహాత్మునివర్ధాప్రయాణానికి ప్రత్యేక రైలుబండి ఏర్పాటు

సిమ్లా, జూలై 15 ప్రత్యేక రైలుబండిలో మహాత్మాగాంధిని వర్ధా చేర్చవలసిందని వైస్రాయి లార్డ్ వేవెల్ ఉత్తర్వు చేశారు. మామూలు రైలులో ప్రయాణం చేసినట్లయితే, ప్రతి స్టేషను వద్ద ప్రజలు విపరీతంగా చేరుతున్న కారణం చేత, మహాత్మునికి అశాంతి కలుగుతున్నదని వైస్రాయి గమనించారు. మహాత్ముడు ప్రశాంతంగా ప్రయాణం చేయడానికి వీలుగా కల్కా నుంచి ప్రత్యేక రైలును అధికార్లు ఏర్పాటు చేస్తున్నారు. గాంధిజీ, లార్డ్ వేవెల్ ఉభయులూ 16 వ తేదిన సిమ్లా నుంచి బయలుదేరవచ్చు

సిమ్లాలోనే రెండు వారాల పాటు వుండి ఆరోగ్యం కుదుటపడుచు కోవలసిందని రాష్ట్రపతి మౌలానా ఆజాద్‌కు వైస్రాయి సలహా ఇచ్చినట్లు కూడా తెలుస్తున్నది. కాని మౌలానా ఆజాద్ ఇందుకు సమ్మతించలేదు

"సిమ్లాసభ విఫలమైందని ప్రజలు నిస్పృహచెంద నవసరంలేదు"

బహిరంగ సభలో నెహ్రూ ప్రసంగం

ఏకధారగా వర్షం కురుస్తున్నా వేనకువేలుజనం హాజరైనారు

సిమ్లా, జులై 15 భోజనపాత్రంగా వర్షం కురుస్తున్నప్పటికీ "సమ్మర్‌హిల్" వైస్రాయ్ స్టేషనువద్ద పండిట్ నెహ్రూ ప్రసంగిస్తాడని తెలిసి వేనకువేలమంది ప్రజలు చేరారు జవహర్లాల్ నెహ్రూ పూర్తిగా తడిసిపోయి సమావేశంలో ప్రసంగించడానికి వచ్చాడు ప్రజలు ఉత్సాహాతిశయంతో జయ జయ నినాదాలు చేశారు పండిట్ నెహ్రూ అరగంటసేపు ప్రసంగించాడు

ప్రాక్ ప్రతీచీ భ్రాతృమండలి యాజమాన్యాన "ఆరమ్స్ డెల్"లో జరిగిన మరొక సమావేశంలో కూడా నెహ్రూ ఉపన్యసించాడు

ఏకధారగా వర్షం కురుస్తున్నందున తడిసి ముద్దలవుతున్నప్పటికీ ప్రజలు నెహ్రూ ఉపన్యాసం వినడానికి హాజరైనారు పండిట్ నెహ్రూ, రాష్ట్రపతి మౌలానా ఆజాద్ ఉభయులూ ఈ సమావేశంలో ప్రసంగించవలసినది కాని, వర్కింగ్‌కమిటీ సమావేశం జరుగుతున్న కారణంచేత మౌలానా ఆజాద్ రావడానికి వీల్లేకపోయింది

పండిట్ నెహ్రూ కొంచెంసేపు మాత్రమే ప్రసంగిస్తూ ఇలా తెలియజేశాడు "సిమ్లా సమావేశాన్ని జయప్రదం చేయడానికి కాంగ్రెస్‌వారు తమశక్తికొద్దీ కృషి చేశారు సమావేశం విఫలమైంది కాబట్టి ఎవరూ నిస్పృహ చెందవలసిన అగత్యం లేదు భారతదేశ స్వాతంత్ర్య సాధనకు కాంగ్రెస్ అనుసరించవలసిన అనేక పద్ధతులలో ఈ వేవల్ పథకము, సిమ్లా సమావేశముకూడా ఒక పద్ధతికి చెందినవి. సమావేశ వైఫల్య కారణంగా ప్రజలు నిరాశచెందక స్వాతంత్ర్య సాధనకు తమకృషిని యథాప్రకారంగా సాగించవలసిందని నా సలహా మేము చేకూరుతుందని ఆశించే, కాంగ్రెస్ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు ఇప్పటికే కారాగారాలలో వున్న తమ సహచరుల విడుదల ప్రసక్తి నైనా కాంగ్రెస్‌వారు ఈసభలో తీసుకురాలేదు కాంగ్రెస్‌వారు అడ్డుపడినందుకు ఈసమావేశం విఫలమైందనే దూరు తమపై పడకూడదని ఆశించడమే ఈప్రసక్తి తీసుకురాకపోవడానికి కారణం సమావేశ విఫలతకు ఎవరిపైన తప్పెదాన్ని వేసినప్పటికీ ప్రయోజనం లేదు."

అ. భా. విద్యార్థిమహాసభాధ్యక్షుని అరెస్టు

శ్రీ కాళేశ్వరరావుగారి నిరసనము

బెజవాడ, జులై 14 అ భా విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షులను శ్రీరామ, సుమేర్ సర్లాగారిని పోలీసులు అత్తరువు నొకదానిని పంజాబు ప్రభుత్వమువారు జారీ చేసియుండిరి. ఈ ఆజ్ఞలు సర్లాగారు ఉల్లంఘించిరి అందువలన పంజాబు ప్రభుత్వమువారు ఆయనను అరెస్టు చేసిరి పంజాబు ప్రభుత్వమువారు పైకొన్న ఈ దన్యను నిరసించుచు ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెస్ ఎసెంబ్లీ విద్యార్థి ఉపసంఘ స్థానము శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారొక ప్రకటన గావించుచున్నారు. అ భా విద్యార్థి కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్ వి ఎస్ ప్రసాదరావుగారు విడిగా ఒక ప్రకటన గావించుచు సర్లాగారి అరెస్టును నిరసించుచున్నారు దేశభక్తదలి విద్యార్థులందరు జులై 22 తేదీన అనుమతిదినము బరిగి, సర్లాగారిని, వెంటనే విడుదలచేయవలసినదిగా ప్రభుత్వమును కోరవలెనని విజ్ఞప్తులు విస్తృతంగా గావించుచున్నారు

బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రారంభోత్సవము

'కర్మ అనే ఫలసాయం; జ్ఞాన మనే బీజం; భక్తి అనే సాగు'-ఇదే మహావాక్యం

శ్రీ కొంరి రామమూర్తిగారి ప్రారంభోపన్యాసం

బాపట్ల, జులయి 16 బాపట్ల వ్యవసాయకళాశాల ప్రారంభోత్సవం నేడు ఎక్కడజరిగింది, ప్రారంభకులు శ్రీ కొంరి రామమూర్తిగారు (మద్రాసు గవర్నరుకు సలహాదారులలో ఒకరు) ఈ ఉపయోగకరమైన వాసంచివచ్చినపుడు వ్యవసాయశాఖ డైరెక్టరు డాక్టర్ బి. వి. నాగార, డెప్యూటి డైరెక్టరు నీతారాం వాగ్రుడ, గుంటూరుజిల్లా కలెక్టరు సుల్తాన్ మొహిద్దీన్‌గారు, మద్రాసు ప్రభుత్వానికి పరిశ్రమల సహాయకారు వి రామకృష్ణగారు, గుంటూరుజిల్లాబోర్డు అధ్యక్షుడు, పి వి కృష్ణయ్య చౌదరిగారును శ్రీరామమూర్తిగారికి బాపట్ల స్టేషనువద్ద స్వాగతమిచ్చారు, పూలమాలలు వేశారు కాలేజి ప్రారంభోత్సవానికి మంచి ఏర్పాట్లుచేసిపెట్టారు ఈ ఎన్నబస్తీ బాపట్ల ఉదయం నుంచి కోలాహలంగా ఉన్నది కాలేజి నివేశనం ఏర్పాటుచేసిన బోర్డుహైస్కూలులో తోరణాలుకట్టి రమ్యంగా అలంకరించారు

వ్యవసాయశాఖ డైరెక్టరు డాక్టర్ బి వి నాగార్‌గారు సభను ఉపక్రమిస్తూ శ్రీ కొంరి రామమూర్తిగారు ప్రారంభోత్సవం చేయవలసినదని కోరారు

(బి వి నాగార్‌గారి ఉపన్యాసం 16 తేదీ పత్రికలో ప్రచురించబడినది).

అంతట రామమూర్తిగారు ఉపన్యసించేముందు మద్రాసు గవర్నరు యీ రెండవ వ్యవసాయకళాశాలా స్థాపనవేళ రాజాలకు వ్రాసి పంపిన సందేశం చదివి వినిపించారు

వ్యవసాయిదారులు తలుచుకొన్న యుద్ధాసంధిన పునర్నిర్మాణ పథకపు ప్రణాళిక బాగోగులు చాలావరకు యీ కాలేజనిబట్టి ఆధారపడగలవని గవర్నరు సందేశంలో ఇలా తెలిపారు ఈ కాలేజుకి ఈ సంబంధంలో సందేశం పంపగలుగుతున్నందుకు సంతోషము తర్కించిన చేర్పరులు లేదే ఎలాటి వ్యవసాయాభివృద్ధినీ సాధ్యముకాదు. ఇప్పుడూ, యుద్ధానంతరం కూడా ఈ కాలేజీ గొప్పగా రాణించగలదనుకొంటాను లేకపోతే జయంకావలెనని గవర్నరు తెలిపారు ఈసందేశం విన్పించిన మీదట శ్రీ కొంరి రామమూర్తిగారు ఇలా ఉపన్యసించారు

వ్యవసాయానికి మూడు రకాల స్ఫూర్తి ఉన్నది ఆధ్యాత్మికంగాను, సామాజికంగాను, ఆర్థికంగాను వ్యవసాయం స్ఫూర్తి మంత్రం అవుతున్నది వ్యవసాయబోధ చేసేవానికి జ్ఞాన భక్తి కర్మలు అవసరము కనుక ఈ కాలేజీలో చదువుకొనే పిన్నవారికి, చదువుచెప్పే అధ్యాపకులకు బక్కమాట చెబుతాను కేవలం శాస్త్రజ్ఞానమే చాలదు అంటకన్న మించినది అవసరము సేద్యంచేసే రైతులను నవజీవులుగా చేయవలసినది కనుక శాస్త్రమిచ్చే తెలివితోనే సరిపోదు ఆ తెలివితో పాటు జీవితపు పరమార్థమును గ్రహించవలెను. అంతరమరుగుండే దేవజ్యోతియెడ భక్తి కుదురుచవలెను లోకాన్ని తీర్చిదిద్దు రూపంపోయటానికి మీ కర్మపరత్వంలో నిమగ్నులగించవలెను ఈ కాలేజికి ఒకమహావాక్యం చెప్పవచ్చును. కర్మ అనే ఫలసాయం పండించటానికి జ్ఞానమనే బీజంతో శ్రద్ధ వ్యవసాయం చెయ్యండి అన వచ్చును ఈ కాలేజినుంచి తయారైవెళ్లేవారు కొత్తవ్యవసాయపద్ధతిని అనుసరించేవారే కాక కొత్తజీవితాన్ని ఉపక్రమించేవారున్నూ కావలెను

సిమ్లాసభ విఫలము

జిన్నాఒక్కడే కారకుడు

లండన్, జులయి 16 లండను లిబరల్ వార్తాపత్రిక "న్యూస్ క్రానికల్" సిమ్లా సమావేశము విఫలము అయిపోవడానికి ముస్లింలీగు అధ్యక్షుడు జిన్నా ఒక్కడే కారకుడు అని నిందిస్తూ సంపాదకీయము వ్రాసింది

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు పిల్లలుకలుగని స్త్రీలు మా మందును వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.

ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును
వెల రు 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు
ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి —
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి డి టి పోస్టు బాక్సు 34, ఢిల్లీ 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA
C D T Post Box 34, DELHI

పూచీ యివ్వబడు
ఉత్తమ తరగతి వజ్రములు
కనీసపు ధరలు
బాపాలాల్ & కంపెనీ (స్థాపితము 1910)
(సరాసరి దిగుమతి చేయువారు)
రత్న బజారు, మద్రాసు

ప్రకటన

సికింద్రాబాదు, హైదరాబాదులలో మా ఆంధ్రదిన, సచిత్ర వార, భారతిమాస పత్రికలను వారి స్వంతబాధ్యతపై అమ్ముటకు మెస్సర్స్. రాఘవన్ అండు కంపెనీ వారిని శ్రీ వి. జ. దిమాల్జీగారి స్థానే మా న్యూస్ వెండర్సుగా ది 16-7-45 నుండి నియమించినాము.

మేనేజరు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆషాఢ శు॥ అష్టమి 1945 సం॥ జూలై 17 మంగళవారం

మం॥ అ రా 1-8 సి॥ తి॥ రా 11-37 వర్జ్యం తె 7-45 కు పున వర్జ్యం తె 5-47 మొ॥ తు॥ నవమి జూలై 18 బుధవారం బు॥ స రా 2-56 స్వా రా 2 3 వర్జ్యం తె 7-29 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ శు॥ అష్టమి మంగళవారము

వ్యవసాయ కళాశాల

భారత నిర్మాణ సమస్యలలో వ్యవసాయ సమస్యది ప్రధానస్థానమని జగద్విదితము. జనాభాలో నూటికి 80 మందికిపైగా గ్రామస్థులై వ్యవసాయమును వృత్తిగా కలవారవుటయే దీనికి ముఖ్య కారణము. అందువల్ల వ్యవసాయాభివృద్ధియొక్క అవసర, ప్రాముఖ్యతను గూర్చి నొక్కి చెప్పుట చర్విత చర్వణముగా కనుపించినను అసందర్భము మాత్రము కాదు.

అదియుగాక, యుద్ధ కారణముగా ఏర్పడిన ఆహారపదార్థముల లోటువలన వ్యవసాయ సమస్య యందు దేశములో శ్రద్ధ మరి ఎక్కువైనది. అదేకారణముగ ఇష్టములేక పోయినను, పరిస్థితుల ఒత్తిడివల్ల ప్రభుత్వముకూడ ఈ విషయమున ఉత్సాహము చూపించ నవసర మేర్పడినది. ఆహారాభివృద్ధి కార్యక్రమములు దీనికి తాత్కాణములు.

ఇపుడు బాపట్లలో స్థాపింపబడిన వ్యవసాయకళాశాల దానిని పట్టి ఏర్పడినదని చెప్పుటకు సందేహములేదు. వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ విశ్వనాథ్‌గారు చెప్పినట్లు రాష్ట్రములో శాస్త్రీయ వ్యవసాయాభివృద్ధి చరిత్రలో ఈ కళాశాల స్థాపన ఒక ఘట్టము. ప్రస్తుత అసాధారణ పరిస్థితులలోనేగాక, శాంతి పరిస్థితులలో కూడ, భారతదేశము ఆహార విషయములో స్వయంపోషకమవుటకు అవకాశమున్నది. ఆర్థికపండితులు ఆర్థికవిధానములో విషయములో మార్గములు సూచింపగలరు గాని, భూమి ఉత్పత్తి శక్తి, అభివృద్ధిగురించి ఏమియును చెప్పజాలరు. పరిశోధనా కేంద్రములవారు వ్యవసాయ శాఖవారు ఈ సమస్యను దృష్టిలో నుంచుకొనెదరుగాక పంటలను పెంచుట పండించుటగాక, తేలికగాను చవుకగానుకూడ పండించ నలసియున్నది. [illegible] ఈ సంబంధములో రైతులకు మార్గదర్శిని అగినవని నమ్ముచున్నాము.

ఈ కళాశాల ఇంత శీఘ్రముగా ఏర్పాటయి, పని ప్రారంభించుటకు డైరెక్టరు భాగస్తులు వృత్తులలో ప్రవేశించినారు! మరి కొంతమంది మాత్రము ప్రభుత్వ మేర్పరచిన కేంద్రములలో పని చేయుచున్నారు. అంతేకాని వీరి వల్ల వ్యవసాయవృత్తికి కొత్తరూప మేర్పడి, యువకులలో ఆవృత్తి యందు అభిరుచి ఉత్సాహము వ్యాపించలేదు.

ఈ విషయము వ్యవసాయ శాఖ డైరెక్టరుగారి దృష్టినుండి తొలగిపోలేదని వారి ఉపన్యాసమువల్ల బోధపడుచున్నది. గ్రామస్థులైన వ్యవసాయదారులు, ప్రదర్శనా కేంద్రములకు గాని, విద్యాసంస్థలకుగాని రాజాలరు. ఈ రెండు సంస్థలలో లభించిన పాండిత్యము, అనుభవము, గ్రామ గ్రామమునకు వ్యాపించవలసియున్నది. దీనికి గ్రామసంఘములను ఏర్పరచి వాటిని సాధనోపాయములుగా చేయవలెనని డైరెక్టరుగారు తమ ఉపన్యాసమునందు సూచించిరి. కాని ఇది సులభ సాధన మార్గము కాక పోవుటే గాక, ఫలప్రదమైన మార్గము కూడ కాదు. ప్రతిగ్రామమునకు సంఘము నేర్పరచి, దాని వ్యవహరణకు, నిర్వహణకు అవసరమైన ఏర్పాటులు జేయుట అతి వ్యయ ప్రయాసలతో కూడిన పని. అసలు నిజమునకు వ్యవసాయదారులు తమలో తాము చర్చించుకొనవలసినది ఏమీ లేదు. ఏమైననున్న అది వ్యవసాయ శాఖ ఉద్యోగస్థులలోనే. వ్యవసాయదారుల అనుభవమును, అవసరములను గమనించి వ్యవసాయశాఖవారు పరిశోధనలను, నాగించవలసియున్నది. దీనికిగాను ప్రతి తాలూకాలోను పరిశోధనా కేంద్రములను, ఏర్పరచి, గ్రామస్థుల సమస్యలను గురించి సమగ్రమైన సమాచారమును సేకరించుటకు, బహుళముగా ఉద్యోగస్థులను నియమించుట అవసరము.

వ్యవసాయ శాస్త్రమున పరిశోధించెడివారె మరొక విషయమును గూడ గమనించవలసియున్నది. మన దేశములో వ్యవసాయము వంశపారంపర్యముగా వచ్చే వ్యాసంగముగా నున్నది గాని వ్యాపారముగ లేదు. వ్యవసాయమును ఒక పరిశ్రమగా ప్రజలు ఎంచి దానికి అంటిపెట్టుకొనునట్లు చూడవలసియున్నది. యుద్ధస్థితినిబట్టి తాత్కాలికముగా పంటలకు కొంత ధరలు లేచినవి. కాని ఆపరిస్థితి మారగానే ధరలు పడిపోయి, అనేకమంది ఈ వృత్తిని విడుచుటకు వీలున్నది. యుద్ధమునకు పూర్వము వ్యవసాయము యెడ ప్రజలకు గల ఈసడింపు భావమురుబట్టి ఈ విషయము తెలియగలదు. ఈసమస్య ప్రధానముగా గ్రామ ఆర్థికశాస్త్రమునకు సంబంధించినదైనప్పటికీ, దీని పరిష్కారమునకు వ్యవసాయ శాస్త్ర పరిశోధకులు చాలదరకు తోడ్పడ

"మారుజి" హోల్‌సేల్ శెకండరీ బియ్యపువర్తకులసభ

ప్రస్తుతం జరుగుచున్న పద్ధతిని రద్దుపర్చి జిల్లా అంతటను గుంటూరు కోపరేటివ్ స్టోరు ద్వారా బియ్యం అమ్మకమునకు చేయబడిన యేర్పాట్లను చర్చించుటకు ది 19-7-45 తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు గుంటూరు కన్యకా పరమేశ్వరి ధర్మ సత్రమందు సభ జరుగునుగాన జిల్లాలోగల హోల్‌సేల్ శెకండరీ బియ్యం వర్తకులు అందరు విచ్చేయ కోరెదను

ఇట్లు
రావు బహదూర్ తెలు జాలయ్య,
కన్వీనరు

గుంటూరు,
7-45.

వేలం నోటీసు

ఈ దిగువ వ్రాసిన వస్తువులు అయా ఆసామీలు మావద్ద తారీఖు ఉంచిరి 1945 జూలై లోగా సదరు వస్తువులు విడుదలకానియెడల 1-8-45 తేదీని వేలంమూలంగా విక్రయించ బడుదుమూలంగా తెలియవర్చుదమైనది

	ఆసామి పేరు	బంగారం విలువ	Gross wt	రు అణా పై
-35	యెన్ని చంద్రయ్య	కమ్మలు 2	0--5-6	5-8-0
-35	వడ్డాది రామమూర్తి	నాగరం	8--8-0	20-0-0
7-35	షేకు మదీనా	బొగళ్లజుముకాలు	1--4-0	15-0-0
7-35	పాల నర్సిమ్మ	కమ్మలు 2	0--8-6	5-0-0
1-35	షేకు మిస్కిన్ కో॥ షేమ	వుంగరం భాయిసహా	0--6-0	10-0-0
2-36	పట్టాల అచ్చయ్యమ్మ	దుద్దులు రాళ్లుసహా	0-13-0	15-0-0
3-36	T M చంద్రభాసుంగు	యెత్తుగొలుసులు	1--0-6	25 0-0
2-36	కలివాడ నారాయణ	2 కమ్మలు	0--5-0	8-0 0
2-37	గుర్లపల్లి వెంకట్రావుగారు	వుంగరం	0 -3-9	5-0-0
9-37	బోరి సురమూర్తి	దుద్దులు రాళ్లుసహా	0-10-0	7-0-0
8-38	కేసిపరపు సూర్యనారాయణ	వుంగరం	0--5-0	8-0-0
6-38	వుప్పిరిశెల జగన్నాథం	వుంగరం	0--7-6	10-0-0
6-38	చింతల సత్తెయ్య	శెరం కమ్మి	0--2-0	3-0-0
1-39	పిడింట్ల అప్పయ్యమ్మ	2 చెవలపూవులు	0--3-6	3-0-0
11-39	పూడి కొండ	2 దుద్దులు, లోలకులు	0--7-6	9-0-0
10-39	రామదేవు కేశవరావు	2 లోలకులు	0--5-9	8-0-0
		తెండి —		
7-36	M. జహిర్ ఖాన్	నెండి కడియాలు	59--8-0	20-0-0
10-35	P గోవిందరాజు	నెండి గొలుసులు	20--0-0	10-0-0

ఖమట్నము
7-45.

ఇట్లు
మంచుకొండ కోదండరామయ్య అండు సన్సు.

ఆంధ్రదేశమందు పేర్గన్న పుస్తకప్రచురణశాల

సరస్వతీ బుక్ డిపో వారి

స్టేజినాటకముల ప్రఖ్యాతి లోకవిదితము. చవులూరు పండలాడిగ అచ్చైన మా నవలలు-హాస్యరసగ్రంథములు చదవని, చదువుకున్న తెలుగువారు లేరు. ప్రతి పాఠశాల లోను, భాండాగారములోను మా పుస్తకములే. మీకే పుస్తకము కావలసినను ఈక్రింది చిరునామాకు వ్రాయండి.

ప్రొప్రయిటరు: కురుకూరి సుబ్బారావు సన్స్,

సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

భయమెందుకు
మందులేనేలేదన్న మహాకుష్ఠులను, నవ మేహ, వెగ, నవవ్యాధులను.—
"లెప్పర్ క్యూర్"
రూపుమాపి సంపూర్ణారోగ్యం సమకూర్చుతోంది!!
లక్ష్మీ & కో (రిజిస్టర్డ్) HO వాత్తెరు RS
బ్రాంచి 2/135, బ్రాడ్వే, పో బా నెం.137, మద్రాసు

మూలవ్యాధి పీడితులు

మూలవ్యాధితో అనేకమంది బాధపడుతున్నారు వారిలో మీరుగూడ కొలయాపన చేయవద్దు. "జిల్ ఒట్టు పైల్ గాన్" అనేయుదు చాల మందిది లోపలికి తీసుకోవలెను శ్రేష్ఠమయిన ఔషధమని అందరు కొనియాడినది. అవస్థగాని, యెక్కువఖర్చు గాని లేకుండ అది మీవ్యాధిని పోగొట్టును. ఏవయసులోనైనా యటువంటి మూలవ్యాధి నైనా, ఎంత కఠినమైనదైనా, ఎంతకాలంనుంచి బాధపెడుతున్నదైనా మూలవ్యాధిని యీమందు వెంటనే పోగొట్టును ఇపుడే అమోఘమైన యీమందును వాడి శాశ్వతంగా యీ భయంకరవ్యాధినుండి విముక్తులుకండు. ఖరీదు రు. 10/- పోస్టేజి వేరు. ఇండియా అంతటను అమ్మబడును.

ఏజెంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారు రోడ్, మదరాసు.

జె. డబ్ల్యు. డి పో వారి

పౌష్టికి.

ఆహారంగాను ఔషధంగాను గుణం జేసేది.
మనమూలికాప్రభావం పసి పిల్లల ప్రాణ పంజరం
దీని ఉపయోగమున పిల్లలకారోగ్యంతో బాటు తల్లిదండ్రులకు సుఖ నిద్రయుగల్గు.

[illegible]

"ముస్లింలీగ్ నుంచే ముస్లిం సభ్యులను తీసుకోడానికి వీల్లేదు"

కార్యవర్గంలో ముస్లిం ప్రాతినిధ్యసమస్య

లార్డ్ వేవెల్-జనాబ్ జిన్నా ఉత్తరప్రత్యుత్తరాలు

సిమ్లా, జులై 15. కొత్తగా ఏర్పాటుచేయ దలచిన కార్యవర్గములోని ముస్లిం సభ్యులందరూ విధిగా ముస్లింలీగ్‌కు చెందినవారే ఉంటారని తాను హామీ ఇవ్వలేనని వైస్రాయి ఈనెల 9 వ తేదీన ముస్లింలీగ్ అధ్యక్షులు జిన్నాగారికి తెలియజేసినారు. అలాంటి పూచీ మరి ఏ ఇతరపార్టీకి కూడా ఇవ్వజాలనని వైస్రాయి స్పష్టంచేసినారు

వైస్రాయికి లీగ్ అధ్యక్షులకూ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములలో ఈ విషయములు వివరింపబడినవి ఈ జాబులు, జవాబులు పూర్తిగా నేడు ప్రకటన అయినవి వీని పూర్తిసారం ఇది.

జూన్ 29 వ తేదీన గవర్నర్ జనరల్ కార్యదర్శి జిన్నాగారికి ఇలా వ్రాసినారు

"జిన్నాగారికి,

మీ కార్యవర్గముతో సలహాపడినతరువాత నేడుదియం గ్రహంలో వైస్రాయి గావించిన సూచనను మీరు అంగీకరించి కలిగితే మీరు ఈదిగువ ఉదహరించిన విధానమును అనుసరించవలసిందిగా వైస్రాయి కోరుచున్నారు.

(1) కొత్త కార్యవర్గంలో వీలుగా చెర్చుకోతగినవారని మీరు రెవలెవరిని భావించుతారో అట్టి ముస్లింలీగు సభ్యుల జాబితాను తయారుచేసి పంపండి ఈ జాబితాలోని పేర్లు ఎనిమిదికి తక్కువ లేకుండా, పన్నెండుమందికి ఎక్కువ లేకుండా ఉండాలి.

(2) ముస్లింలీగ్‌కు చెందని ఇతరులను కూడా కార్యవర్గంలో చేర్చుటకు అర్హులని—ఇతరసంఘములకు చెందినవారిని—ప్రయోజనకరంగా సూచింపగలమని మీరు తలంచితే అట్టివారిని కూడా మీరు సూచింపవచ్చును అందుకు ఆటంకము ఏమీలేదు ఆ జాబితాను లీగ్ సభ్యులందరి పేరుగాఉండాలి ఇదంతా కేవలం వారి వారి యిష్టా యిష్టముల మీదనే ఆధారపడి ఉన్నదని సభలో నేడుదయం స్పష్టపరిచినట్లు వైస్రాయి విశ్వసిస్తున్నాడు

తనకు చేరిన జాబితాలను శ్రద్ధగా పరిశీలించి, ఆ జాబితాలలోంచి, పేరుగా తన మనస్సులో ఉన్న పేరులలోంచి, కొన్నిటిని మీచేతనే, అన్నిపక్షములకూ, బ్రిటిషు ప్రభుత్వానికి అంగీకారముగా ఉండే కార్యవర్గాన్ని తయారుచేయవలసిందని వైస్రాయి సంకల్పము అలాగైతే నాయకులందర్నీ, మీతోకూడా, కలసి చర్చించి ఆ పిమ్మట సమావేశానికి ఏమైనా సూచనలు చేయడం ప్రయోజనకరంగా ఉంటుందా, ఉండదా అని నిర్ణయం చేసుకుంటారు

జిన్నాగారి షరతులు

వైస్రాయి జాబుకు జిన్నాగారు జూలై 7వ తేదీన లార్డ్ వేవెల్‌కు ఈ దిగువ జవాబును పంపినారు

"ప్రియమైన లార్డ్ వేవెల్

నాయకుల సంప్రదించి సమావేశములోనూ, అనంతరము 29 వ తేదీన మీ అంతరంగిక కార్యదర్శి వ్రాసిన లేఖలోనూ మీరు గావించిన సూచనలను నా కార్యవర్గం ఎదుట ఉంచినాను కార్యవర్గం అతి జాగ్రత్తగా విచారించి ఈ అభిప్రాయములను మీకు తెలియచేయవలసినదిగా నన్ను కోరెను.

అవి ఏమిటి అంటే

(1) ఏర్పాటుచేయవలసిన కార్యవర్గంలోకి ముస్లింలీగ్ సభ్యులను తెలుపుతూ జాబితాను పంపవలసిందిగా మీ సూచనపై కార్యవర్గం ఇలాంటి ప్రతిపాదనసందర్భములో గౌరవ మంగు వైస్రాయిగారైన లార్డు లిన్‌లిత్‌గోకు కార్యవర్గం ఇచ్చిన సమాధానమును మీకు ఇప్పుడు తెలియపరచవలసినది 1940 ఆగస్టులో లిన్‌లిత్‌గో గావించిన ప్రతిపాదనమును లీగ్ కార్యవర్గం నిరాకరించినది కార్యవర్గం అభ్యంతరములను వారికి నివేదించగా వారం ప్రతిపాదనలను ఉపసంహరించుకొని, 1940 సెప్టెంబరు 23 వ తేదీన ఒకజాబు వ్రాయుచు మరొకసూచనను చేసియుండిరి లీగ్ అధ్యక్షులకు ఆనాడు లార్డు లిన్‌లిత్‌గో వ్రాసిన జాబులోని ఒకభాగము ఉల్లేఖించుచున్నాను

"లోగడ, ఒకజాబితాను పంపగోరుచేయ వలసిందని నేను మీకు వ్రాసినవలకు మీ అభ్యంతరములను మిమ్ములను సమర్థించిన ఇబ్బందులను నేను సుస్థిరంచినాను తరువాత మీ ఉభయుల మధ్య జరిగిన చర్చను పురస్కరించుకొని, ప్రతినిధుల ఎన్నిక బాధ్యత పూర్తిగా గవర్నర్ జనరల్ పైనే ఆధారపడి ఉండగా, ముస్లింలీగ్‌కు సంబంధించిన ఈ ఎన్నిక [illegible] ఎంపిక [illegible] అంతరంగ [illegible], స్త్రీ వాయకులకూ [illegible] ఆధారపడి [illegible] కలిగి ఉన్నట్లు కోరుచున్నాను. ఇదే పద్ధతిని కోరిన [illegible] మీ [illegible] విధానము అనుసరించవలసినది"

ఈ రెండవ సూచన లీగుకు అంగీకారముగా నుండెను లోగడ నిర్ణయమైన పంథానే అనుసరించవలెను ప్రస్తుత సందర్భములో ముస్లింలీగుకు సంబంధించినంతవరకు అని కార్యవర్గము అభిప్రాయపడుచున్నది

(2) నియామకము కొరకు ఆఖరికి బ్రిటిషుప్రభుత్వమునకుపంపడానికి పూర్వం కొత్తగా ఏర్పాటు చేయవలసిన కార్యవర్గంలోని ముస్లిం సభ్యులందరూ ముస్లింలీగ్ నుండే ఎన్నికోవాలి అని, ఆ ఎన్నిక మీకూ, లీగ్ అధ్యక్షులకి మధ్య ఆంతరంగికచర్చకు లోబడే జరగాలనీ కార్యవర్గం అభిప్రాయపడుచూ ఉన్నది.

ఈవిషయంలో కార్యవర్గం దృఢాభిప్రాయం కలిగిఉన్నది శ్రద్ధాసమాత్రములకు సంబంధించినదిగా కూడా భావించుచూ ఉన్నది

(3) పైన వివరించిన అంశములతో బాటు కార్యవర్గం మరికొన్ని విషయములనుకూడా చర్చించినది అధికసంఖ్యాకుల అన్యాయనిర్ణయములనుండి రక్షించుటకు శక్తివంతమైన ఏర్పాటులు ఒకవిషయం, అల్పసంఖ్యాకుల హక్కుల రక్షించుటకు వైస్రాయి వీటిలో చేలాయించబడు నని కామన్వెల్త్ సభలో ఇండియా కార్యదర్శి ప్రకటించినందులకు కార్యవర్గము సంతోషించుచున్నది కాని ఈ తాత్కాలికపు ఏర్పాటు ఒకదుడుకులు లేకుండా సాగిపోవాలి అంటే మరొక రక్షణ, అవసరమని కార్యవర్గము భావించుచున్నది సభ్యుల సంఖ్య, కార్యవర్గం నిర్మాణ పద్ధతి ఆవిధంగా తెలిపి తరువాత ఆలోచించవచ్చునని కూడా కార్యవర్గం అభిప్రాయపడుచున్నది

పైవాక్యములలో నా కార్యవర్గము ఏకాభిప్రాయమును తెలిపినాను మీరు కావాలి అని కోరితే మిమ్ములను కలుసుకొని ఈ నిర్ణయములకు, గావించుటకు కారణములకు వివరింపడ్డముగా ఉన్నాను —జిన్నా

ఈ జాబుకు జూలై 9వ తేదీన సర్ ఇవాన్ జెంకిన్సునుంచిజిన్నాగారికి ఈదిగువ జవాబు వచ్చింది

"ప్రియమైన జిన్నాగారికి,

మీరు జూలై తేదీన వ్రాసినజాబుకు అభివందనములు తెలుపవలసినదిగా వైస్రాయి కోరినారు నేటి మధ్యాహ్నం నాలుగు గంటలకు గానీ, మీకు సౌకర్యంగా ఉంటే ఆతరువాతగానీ మిమ్ములను కలుసుకొనుటకు వైస్రాయి ఉత్సహించుచున్నట్లుకూడా తెలియచేయమనినారు ఏ గంటకు వచ్చేదీ నిర్ధారణచేసి మాకు టెలిఫోన్ ద్వారా తెలియచేయుచుని మీ కార్యదర్శికి మీరు చెప్పగలరని ఆశిస్తున్నాను"

లార్డ్ వేవెల్ జాబు

లార్డ్ వేవెల్ జులై 9 న జిన్నాగారికి ఈ విధంగా వ్రాసినారు

"ప్రియమైన జిన్నాగారికి,

మీరు 7 వ తేదీ వ్రాసినజాబుకు వ్రాత పూర్వకముగా నేను జవాబు ఇస్తే మీపని తేలిక అవుతుందని నిన్న సాయంకాలం మీతో సంభాషణాంతరమున మీరు చెప్పినారు ఆ లేఖలోని మొదటి అంశము మీరు మూడవ అంశముమీదా ఏలాంటి వ్యాఖ్యానాన్నీ మీరు నిరీక్షించుటలేదను కుంటాను మీరు సంభాషణలో చెప్పిన అంశములకు సంబంధించి జరిగింది ఆ సంభాషణలో "బ్రిటిషు ప్రభుత్వానికి అంత్య నిర్ణయం కొరకు కార్యవర్గ జాబితాను పంపే ముందు ముస్లిం సభ్యులందర్నీ ముస్లింలీగ్ నుంచే ఎన్నుకోవాలి" అనేదే

మీ ఇబ్బందులకు నేను సుస్థిరంచుచున్నాను కాని మీ రక్షిక హామీని ఇవ్వజాలనందుకు సంతోషించుచున్నాను అంటే కొత్త కార్యవర్గములోని ముస్లిం సభ్యులందరూ ముస్లింలీగ్‌వారే ఉండాలనేదే మీ కోరిక నేను మీకు విశదపరచినట్లు ఆలోచించి [illegible] ఇవ్వగలను.

ప్రాతినిధ్యం, సామర్థ్యం రీతి అందరూ అంగీకారంగా [illegible] కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడానికి నేను ప్రయత్నించవలసి ఉన్నది కాని వారికి ఇష్టం లేకుంటే నా పరిష్కారంలో సహాయపడవలసిందని నేను ఏ పక్షమునూ, ఏ వ్యక్తినీ నిర్బంధింపజాలను

మీరు ముస్లిం లీగ్ జాబితాను పంపితే నాకు చాలా సహాయంగా ఉంటుంది మీరు అలా చేస్తారనే నేను హృదయపూర్వకంగా విశ్వసిస్తున్నాను ఎనిమిది మంది పేర్లను సూచించమని నేను కోరినాను కాని మీరు ఎక్కువ మందిని సూచించడానికి ఇష్టపడకపోతే తప్పకుండా అయిదుగురి పేర్ల జాబితాను తీసుకుంటాను ఆ విధంగా నేను సూచించే పరిష్కార మార్గం మీకు అంగీకారంగా ఉంటుందా లేదా అనే విషయం మీరు ఆలోచించవచ్చును వచ్చే రెండుమూడు సంవత్సరములలోనూ, భారతప్రభుత్వ నిర్మాణం ఏ విధంగా ఉన్నప్పటికీ—అనేక ప్రధానమైన నిర్ణయములను గావింపవలసి వున్నది సైనికుల విడుదల, ఆర్థిక అభివృద్ధి, పన్ను విధింపు, వ్యాపారము ఇత్యాది విషయములకు సంబంధించిన ఈ నిర్ణయములను ఆపుటకువీలు లేదు కనుక అన్యత కలిగిఉండు కార్యవర్గం ప్రదాన రాజకీయపక్షములకు సంబంధించినవారితో కూడిఉన్నదిగా ఉండాలని బ్రిటిషుప్రభుత్వం అభిమతం కార్యవర్గ నిర్మాణంలోనే గాక ఆ కార్యవర్గం కార్యక్రమంలోనూ అన్ని పక్షములకూ న్యాయం కలుగునట్లు చూడుట నా ప్రధాన విధి

మీ అనుచరుల సహాయము, మీ సహాయము నాకు అవసరము. మీరట్టి సహాయము చేయుదరని ఆశిస్తున్నాను ఈ లేఖను మీ సహచరులకు చూపవచ్చును ప్రచురణకు ఉద్దేశింపబడలేదు"

ఆరోజే జిన్నాగారు లార్డ్ వేవెల్‌కు ఈవిధంగా జవాబు పంపినారు

"ప్రియమైన లార్డ్ వేవెల్,

మీ 9 వ తేదీ జాబుకు అభివందనాలు. ఈజాబును కార్యవర్గంఎదుట ఉంచినాను కార్యవర్గంలోని ముస్లిం సభ్యులందరూ ముస్లింలీగ్‌కు చెందినవారే ఉండగిలరనే హామీని మీరు ఇవ్వలేకపోయినందుకు చాలా విచారించుచున్నట్లు మీకు తెలుపవలసినదిగా నన్ను కోరినది జూలై 7 వ తేదీన మీరు వ్రాసిన జాబులో కార్యవర్గం ప్రధాన సూత్రములలో ఒకటిగా దీని నభావించుచూ ఉన్నట్లు నేను తెలియజేసినాను ఈ పరిస్థితులలో మీరు కోరినట్లు మీ కొత్తకార్యవర్గంలో చేరగలసభ్యుల జాబితాను మీకు పంపలేకపోయినందుకు విచారించుచున్నాను

వీలుగా ఉండే అన్నివిధాల మీకు సహాయపడవలెననే లీగ్ కమిటీ సంకల్పము, నా ఉద్దేశ్యము అని మీకు హామీ ఇవ్వ సత్సహించుచున్నాను. కాని మా ప్రధాన సూత్రముల విషయము మాకు సాధ్యంగాదు

కనుక మీరు తెలిపిన ఇతర విషయముల గురించి నేను ఇప్పుడు ఏమీ చెప్పవలసిన అవసరంలేదు.

గవర్నర్ జనరల్ కార్యదర్శి నుండి 10 వ తేదీన జిన్నాగారికి ఈ జాబువచ్చినది.

"ప్రియమైన జిన్నాగారికి, మే 9 వ తేదీ లేఖకు అభివందనములు తెలుపవలసిందిగా వైస్రాయిచన్ కోరినారు పరిస్థితుల విచారించుటకు రెండు మూడు రోజుల వ్యవధి వారికి కావలసి వుంటుంది ఏమి చేయవలసిందీ నిర్ణయించుకొనినప్పుడు మీకు వారు వ్రాస్తారు"

మదరాసు ధరలు

మదరాసు, జూలై 16

వేరుసెనగ, (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం సెమినీపప్పు డిలాఆపీసువెల 71-8-0 72-8-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి చెక్కురకం ప్లాంటేషన్ ఎక్సుపెల్లర్ (పేర్సుటాక్సుతో సహా) రు 168-0-0 కొబ్బరినూనె 38 పౌనుగల డబ్బా 1-కి 21-0-9 కొల్పరి కాయలు (ఏలోరురకం) 1100 కి 130-0-0 150-0-0 కొంబోరకం కొరడాచేరి 95-0-0 105 0-0 ఆముదము (బిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుదాగంది 195-0-0. దత్తెరా కాయ్యుడు 52-6-1 53 0 4

బంగారు వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరకు 1-కి (పిల్లరదం) 53-14-0 పెట్లా బంగారు తులం 79-0-0. వీరువెండి తులము 100-కి (కెడి) 138-8-0 తులం వెండి 1-కి 1-7-0

నూలుధరలు

మదురమిల్సు — 20 నెం బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు - నెం 20½ కంటోడియా (10 పౌ) 11-10-0 40 నెం కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొత్తారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం కాన్సిల్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25 0-0. 100 నెం ఇతర రకాలు (5 పౌ) రూ 32-8-0

ఆమె ప్రతిరోజూ సాయంత్రం పిల్లలతో పల్లగాలికి బయలుదేరుతుంది ఆమెను, ఆమె సంతానాన్నీ ప్రతిరోజూ చూచే ఆ వీధివారు —"ఆనందం అంటే ఆమెదే" అంటారు

కేవలం, ఆమె ఆరోగ్యవతి ఆమె పిల్లలూ ఆరోగ్యవంతులు కుటుంబానికంతకూ తన ఆరోగ్యం ముఖ్యమని ఆమె యెరుగును. కనుకనే ఆమె సర్వదా "లాక్టోజెను నమ్ముకొని వుంటుంది

"లాక్టో" బుడుదోషాల్ని దూరంచేసి స్త్రీల ఆరోగ్యసౌందర్యాల్ని వృద్ధిపరుస్తుంది కనుకనే "లాక్టో" స్త్రీజన కల్పవల్లి అన్నారు

"లాక్టో" అంటూ పిలుచుకు



కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట, మద్రాసు.



మీ స్నేహితుడు
బ్యాంకర్.

చందావేసిన
మూలధనము రు 4 కోట్లు
చెల్లింపబడిన
మూలధనము రు. 2 కోట్లు
రిజర్వుఫండ్ 7½ లక్షలు

మీ వ్యాపారంగురించి ఇతరులంటే మీకు యెక్కువగా తెలుసునని మేము గ్రహించినప్పటికీ, మీ వ్యాపారం గురించి ఆర్థిక సమస్యకు సంబంధించి ఒకప్పుడు మీకు లైటి సలహా కూడ అవసరమై వుంటుంది

సర్వకాల సర్వావస్థలయందు మమ్ము వుపయోగించుకొనుడని కోరుచున్నాము ఈ బ్యాంకును మీ స్నేహితుని మాదిరి మారు కొనండి కానున్న సౌకర్యములు తోడ్పాటు యిచ్చుటకు సిద్ధముగా వున్నది

ప్రపంచములో అన్నివైపులా యేజంట్లు వున్నారు.

THE UNITED COMMERCIAL BANK LIMITED

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.

జి. డి. బిర్లా: చైర్మన్
జనరల్ మేనేజరు—బి. టి. తాకూర్.

2, రాయల్ మెట్రో ఛేంబర్స్, కిలటిత్తా.

బ్రాంచీలు, ఏజన్సీలు ఇండియాలోని ముఖ్యమైన రేవులలో ఉన్నవి

బ్రాంచి ఆఫీసు — హెడ్ ఆఫీసు
పాపులర్ పేట, మద్రాసు — 310-11 లింగిచెట్టివీధి, మద్రాసు
బ్రాంచి మేనేజరు — హెడ్ ఆఫీసు మేనేజరు
శ్రీ ఆర్. వేణుగోపాల్. — శ్రీ ఆర్. కె. అయ్యంగార్.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram "Santha" Trichinopoly

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి



రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పౌను గెట్టిపిమ్మలో తయారు చేయబడిన రాళ్లుపెట్టిన నగలు
మావద్ద చిక్కును
బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును
ప్రొప్రయిటరు — సి. పి. సరసిమ్హులు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

కావలెను

గుడివాడ తాలూకా యలకుర్రు

గ్రామములోనున్న శ్యామలా హైయర్ ఎలిమెంటరీ పాఠశాలలో యిద్దరు సెకండరీ గ్రేడుఉపాధ్యాయులు కావలెను. జీతము నెల 1కి ఎలవెన్సుతోసహా రు.30/– ఉచిత వసతి గృహము. వలయువారు, మేనేజరు పేర పంపనే దరఖాస్తులు పంపవలెను.

బెజవాడ పుష్కరము ప్రదర్శనశాలలో దొరుకును



ఎక్కువ సరుకు కావలసినవారు ఈ దిగువ ఎడ్రెసున వదయగలరు

గలియకోట్ వాల అండ్ కంపెనీ,
యెందూరు పీరయ్యపేట్ట, బెజవాడ



జిల్లా ఏజంట్లు కావలెను.

కుష్ఠు

బొల్లి, నెగ, సవాయి, మొదలైన సకల మేహములకు

గ్యారంటీ చికిత్స.

10 రోజులలో క్యాటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము

రెడ్డి అండ్ కో (రిజిస్టర్డు)

గోపాలపురము, తణుకు.

ఆనందసుధ

కంఠపుష్టిని కలిగించును
సమస్తవ్యాధులను మరించును
8 ఔ॥ రు. 5-0-0
N.B: మానధర్మముకను 250 రకముల మందులు దొరకును
డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రివారు
రాజమండ్రి (M.S.M.R.Y.)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

హిందువుల భోజన ఫలహారములు

సరుకు సదుపాయము

మద్రాసు, బెజవాడ మధ్య నం. 3, 4 గ్రామము స్టేషనుల ఎక్స్‌ప్రెస్సులలో ప్రయాణము చేయువారికి భోజనము ఫలహారములు, పానీయములు దొరకునట్లు సహాయము చేయుటకు 1945-వ సం॥ జూలై 2వ తేదీనుండి యిండియన్ క్యాటరింగ్ కోరియరు సర్వీసు ఏర్పాటు చేయబడును.

ఒక కోరియర్ ప్రతిరోజు అప్ అండ్ డౌన్ ట్రైయినులో ప్రయాణము చేయును. అతడు తెల్ల డ్రెస్సు యూనిఫారం ధరించి ఒక బ్యాడ్జి వేసుకొనును. టికిట్లు అరనిని ప్రయాణీకులు సులభముగా గుర్తుపట్టవచ్చును.

భోజనము, ఫలహారములు, పానీయములు ప్లేటులపై దొరకే విషయములో ప్రయాణీకులకు సమాచారము తెలియజేయ, ధరలు తదితరములు తెలుసుకొని, భోజన టికెట్లు మాత్రమే అమ్ముచుండును.

ఈ సర్వీసుకు ప్రత్యేకముగా రుసుము యివ్వనక్కరలేదు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No.7, Thambu Chetty Street, G.T. Madras.

వేలము అమ్మకము

మంచిస్థితిలో వున్నవి 12 యినుప

రైల్వే రెయిల్సు, 12 సెకండ్ హ్యాండ్ 400 సి. పి. పెట్రోమాక్సులైట్లు యీనెల 30 వ తేది మధ్య 2 గంటలకు పంచాయితీబోర్డు ఆఫీసులో, దినపు సంతకముచేసినవారిచేగాని లేదా వారి అధికారము పొందినవారిచేగాని బహిరంగవేలములో అమ్మబడును.

యెగ్జిక్యూటివు ఆఫీసరు,
పంచాయతీబోర్డు ఆఫీసు, ఆత్మకూరు,
కర్నూలుజిల్లా, 8-7-1945.

కావలెను

ఆంధ్రదేశంలో ఒక గొప్ప పారిశ్రామికసంస్థయందు శిబ్బంది కాలనీకి (Staff Colony) సూపరింటెండెంటుగా పనిచేయుటకు, మంచిశక్తి, బలము, చురుకుదనము కలిగి రిటైరయిన ఒక తెలుగు మునిసిపల్ కమీషనరు కావలెను. వయస్సు, యోగ్యతలు, అనుభవము కావలసిన జీతము మొదలైన వివరములను తెలియపరచుచు, వెంటనే దరఖాస్తులు పంపుకొనుడు. బాక్సు నెం. 874, c/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

ప్రకటన

నాకు 1 పద్మనాభయ్య, 2 నాగ

భూషణం, 3 సుబ్బారావు అను ముగ్గురు కొమాళ్లు వున్నారు. నాకు వుండి యున్న ఆస్తి అంతయు నా స్వార్జితము అయివున్నది. నా కొమాళ్లలో నా రెండో కొమారుడు నాగభూషణం సుమారు 10 సంవత్సరముల క్రిందట మాలో తన భాగమును వదలుకొని రొఖంగా వేయిరూపాయలు తీసుకొని యున్నాడు. అతడు అక్రమముగా మా విరోధి విభాగం నిమిత్తం ఒంగోలు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో దావాచేయగా ఆ దావా కోర్టువారు తోసివేసియున్నారు. నేనున్నా తక్కిన నా యిద్దరి కొమాళ్లు జాయింటు కుటుంబముగా యుండి జాయింటు వ్యాపారం చేస్తూ వున్నారు. నా కుటుంబములో కాని నా వ్యాపారములో కాని నా రెండో సుమారుడు అయిన నాగభూషణంకు యెట్టి హక్కులేదు. కనుక నాగభూషణం యిక నాకు చేసిన బుణములకు గాని యీయుండు చేయబోవు బుణములకు గాని అతను చేయు వ్యాపారమునకు గాని నాకు యెట్టి జవాబు లేదు. నాకు లోకులవల్ల రావలసిన బాకీలు రాబట్టుకొనుటకు అతనికి యెట్టిహక్కున్నా లేదు. నాకు రావలసిన బాకీలు గనక నాగభూషణంకు చెల్లించకూడదు అనిన్ని అట్లు చెల్లించిన నాకు నిమిత్తం లేదు అనిన్ని నా బాకీదార్లకు తెల్పుటకు అయినది.

అద్దంకి. 21-4-45 } నందిపాటి శేషయ్య, అద్దంకి.–(గుంటూరు జిల్లా)

భూముల వేలం ప్రకటన

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా

రోలుపడి గ్రామంలో వున్నట వంటి శ్రీపూటుకూరు యస్టేటు జమీందారిణివారి స్వంత కమతం తాలూకు పల్లంభూమి సుమారు యు 23 న్నూ మెరకభూములు సుమారు యు 11 యున్న (లేతమామిడితోట యు 8-29 ట్లున్న, ఏటివడ్డు మామిడితోట యు 2-90 యున్న) శ్రీ జమీందారిణివారి పుత్రునుకు లోబడి 24-7-45 తేది మధ్యాహ్నం రెండుగంటల లగాయతు తిరువూరు గ్రామంలో శ్రీ కుసికిపాడు యస్టేటు జమీందారుగారి బంగళాదగ్గ బహిరంగ వేలములో విక్రయించనమవును. కావలసినవారు భూములు చూచుకొని వచ్చి పల్లంభూమికి రు 1000/-లున్న మెరకభూములకు రు 100 లున్న గరావతు వుంచి స్వయముగా గాని వారి యనుమతిపొందిన ఏజంటుద్వారాగాని పాట కొనవచ్చును. పాట కొట్టివేయగానే గరావతు మొత్తము కలుపుకొని పాటమొత్తములో ¼ వంతు వెంటనే కట్టవలెను. మిగతా పరతులు పాటకాలమందు చదివి వినిపించబడును. ఇతర వివరములు కావలసినవారు యీదినపవారినిగాని లేక రోలుపడి సబుడ్డారునుగాని కనుగొనవచ్చును. రోలుపడి గ్రామము తిరువూరుకు 4 మైళ్లలో రోడ్డు మీద వున్నది.

పులుగుర్తి దుర్గాప్రసాదరావు,
హుజూరుసమస్తా, మకాం; పూటుకూరు,
మెకలపాడు పోస్టు (కృష్ణాజిల్లా) 28-6-45.

స్వాతంత్ర్యానికైత్యాగం

వైశ్య సంఘమున శ్రీప్రకాశంగారి ఉపన్యాసం

మదరాసు, జూలై 16: శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు ద. ఇ. వైశ్యసంఘ సాహిత్యశాఖ ప్రారంభోత్సవం నిన్న సాయంకాలం జరిపిరి. వి. రామచంద్రనుగారి స్వాగతోపన్యాసానంతరము, అధ్యక్షత వహించిన స్వామి వెంకటాచలంగారు ప్రకాశంగారు అతి ధైర్యంతో దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడే ధీరులనియు, అట్టి నాయకులు మన మధ్య నుండుట ఎంత యో ఉత్సాహకరముగ నుండు ననిరి.

ప్రకాశంగారు తెలుగులో ఉపన్యసించుచు, కాంగ్రెసు మంత్రివర్గ మున్నపుడు దేశపరిశ్రమల అభివృద్ధికి, భూమి శిస్తు విధానం మార్చుటకును ప్రయత్నించెను, కాని పని ముగిసే లోగా రాజీనామా నియ్యవలసివచ్చెను. తిరిగి మంత్రి పనులు వస్తే ఆ పని కొనసాగిస్తా మనిరి. కాంగ్రెసు నాయకులు జైళ్లలో నుండగ కొందరు బ్రిటిషు ప్రభుత్వంవద్ద కించిరు లాభ మేనా పొందుదా మని ప్రయత్నించుటను నిరసించిరి. కాని ప్రజలు నాయకుల పక్షమే యుండి, దృఢమగు పట్టువల చూప బట్టి, బ్రిటిషువారు వేవెలు ద్వారా రాజీ సూచనలకువచ్చిరి. అది సంతోషించదగ్గ విషయమే. సిమ్లా సభలు విఫలమయినందుకు విచారం లేదు. స్వాతంత్ర్యం ఒరిస్తే వచ్చేదికాదు. స్వాతంత్ర్య సాధనకై జరిపిన పోరాటంలో అమెరికావంటి దేశాలే ఆదిని అడుగంటినవి. అన్నింటితో పోల్చిన భారతదేశం చేసిన త్యాగమే ఎక్కువయినది. కనుక కాంగ్రెసు రాజ్యాధికారం స్వీకరించినా స్వీకరించకపోయినా యువకులు పట్టుదలతో కృషిచేసి బ్రిటిషు వారివద్దనుండి అధికారం తీసుకోవాలి. అని ప్రకాశంగారు తెలిపిరి.”

లీగుకి లొంగిపోవడం తప్పు

టి. ప్రకాశంగారికి మొన్న సాయంకాలం భారతీయ విద్యార్థులు కాంగ్రెసు హిందీ ప్రచారసభయందు సన్మానపత్రమొసంగెను. శ్రీ ప్రద్యుంగారు స్వాగతమొసంగెను, యిదివరకు దేశనాయకులు విద్యార్థులకు సరియైన మార్గం చూపలేదనియు, 1942 సం॥ న చర్యలు ప్రజా విప్లవంగానే భావించాలనియు, అధి అంతర్యరుగ జరుగబట్టే, యీ సిమ్లా సమావేశం ఏర్పాటు చేయబడిందనియు చెప్పిరి.

ప్రకాశంగారు బదులుచెప్పుచు, కాంగ్రెసునకు అపజయమున్నది లేదనియు, కేవలం తాత్కాలికం యేర్పాటుగా హిందూ-ముస్లిము సమాన ప్రాతినిధ్యానికి కాంగ్రెసు ఒప్పుకుందనియు, అప్పటికి జిన్నా అంగీకరించకపోవడం కేవలం అన్యాయమనియు చెప్పిరి. లీగు ప్రాతినిధ్యం వహింపని ముస్లిములు కొందరు ఉన్నారని జిన్నాయే అంగీకరించెను.

అటువంటిలీగునకు వావేలుగారు ఎక్కువ ప్రాధాన్య మొసంగుట తప్పు. విద్యార్థులకు విద్యతోబాటు రాజకీయాలు నేర్పాలి. కాలేజీలు విడిచేసరికి దేశపరిపాలనకు తగిన అర్హత వారికుండేటట్లు చేయాలి. రష్యా విద్యాసంస్థలన్నీ యుండును. విద్యార్థుల సంస్థలలో పిఠాధిపాలుండక, అన్ని ఒకటిగారాలని కోరుచున్నాననిరి.

మోహనలాలు మెహతాగారు అధ్యక్షత వహించిరి.

పనివారి శ్రేయమే ప్రధానం

కాంగ్రెసు జనసామాన్యం యొక్క శ్రేయస్సుకొరకే పనిచేయుచున్నది. పనివారి శ్రేయము కోరుచుండబట్టే కార్మిక సంఘాలు స్థాపించాలని కాంగ్రెసు బోధించు చున్నది. కార్మికుల కొరకు పనిచేయకుండా వుంటే నేను కాంగ్రెసులో నుండను – అని వి. వి. గిరిగారు, ఆదివారం నాడు మదరాసులో బొరలు వర్కర్సు యూనియను సభయం దుపన్యసించుచు నుడివిరి.

తమిళనాడు రాడికలు డెమ్యాక్రిటిక పార్టీ వార్షికసభ ఆదివారం నాడు గోఖలే హాలులో వి. ఎం. తర్కుండి గారి అధ్యక్షతను జరిగినపుడు, వేవెలు పథకం విఫలమగుటకు సంతసించుచు, బ్రిటిషు, భారతీయ స్వార్థపరుల పరిపాలన స్థిరంచేసే యత్నం విఫలమయినట్లు అభిప్రాయపడుచు పలువురు ఉపన్యసించిరి.

‘ప్రకాశం ట్రస్టు’ శ్రీ రంగా విజ్ఞాపన

నిడుబ్రోలు, జూలై 14: ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులుగారికి నిధి సమర్పణ చేయదలచిన విశాఖ కిసాన్ కాంగ్రెస్‌వారి సంకల్పం హర్షిస్తూ శ్రీ యన్. జి. రంగాగారు ఇలా ప్రకటిస్తున్నారు.

ఆంధ్రులకేకాదు మద్రాస్ రాజధాని ప్రజలందరూ పంతులుగారికి కృతజ్ఞతాబద్ధులైయున్నారు. కనుక నాలుగు రాష్ట్రాల కాంగ్రెస్ ప్రజాసంస్థల వారును ‘ప్రకాశం ట్రస్టు’ శాశ్వత నిధికిగాను లక్ష రూపాయలు పోగుచేయవలెనని విన్నవిస్తున్నాను. ఆనిధి వారి సేవాభగ్యానికిచిహ్నమై వుండు. దానిమీదవచ్చే వడ్డీ వారు వాడుకోవచ్చును.

సిమ్లాసభ వైఫల్యము

నాయకులవ్యాఖ్యానములు

మద్రాసు, జూలై 14. ‘సిమ్లాసభ విఫలమైనదని కొందరనుకొనవచ్చును. కాని నేనట్లు తలపను. జిన్నాగారివాద మెంత నిస్సారమైనదో స్పష్టముచేయుటచే నది చాల విజయవంతమైనదని తలచుచున్నాను’ అని సిమ్లాసభ వైఫల్యమునుగూర్చి వ్యాఖ్యానము గావించుచు ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీ టంగుటూరిప్రకాశంగారు చెప్పిరి. ఇంతకొప్ప విషయములో జిన్నాగారు హ్రస్వదృష్టిని కనబరిచినందుకును, లేనబడు నైఖరి నవలంబించినందుకును ప్రకాశంగారు చింతించిరి. వేవెల్ ప్రభువు, బ్రిటిషుప్రభుత్వము ముందడుగువేసి, సంపూర్ణంగా సహకారము గావింప వాగ్దానము చేసినవారితో కూడిన జాతీయ ప్రభుత్వ మేర్పరుపవలెననికోరిరి.

శ్రీ కాళేశ్వరరావుగారు

బెజవాడ, జూలై 14: సిమ్లాసభ వైఫల్యమునకు ఒక్కపక్షముమాత్రమే అనగా బ్రిటిషు ప్రభుత్వము మాత్రమే నిందార్హులని శ్రీ ఏ. కాళేశ్వరరావు చెప్పిరి. జిన్నాగారి పాకిస్థానను ఎజెండాతోనైనా చాలమంది బ్రిటిషు రాజకీయవేత్తలు సమర్థించుచుండిరనిన్నీ, వేవెల్ ప్రభువు చిత్తశుద్ధిగలవాడని తలచినప్పటికి నైట్ హాలు జిన్నాను వదలిపెట్టవనిన్ని హామీనిరి. ‘మతతత్వమును నిర్మూలముచేసి, అన్ని సంఘములవారు జాతీయ తత్వము నలవరచుకొన్నగాని ఈ దేశమునకు మోక్షములేదు’ అని కాళేశ్వరరావుగారనిరి. (అ. ప్రె.)

శ్రీ వి. వి. గిరి

మద్రాసు, జులై 14: ‘జిన్నాగారును, ముస్లిమ్ లీగు వర్కింగ్ కమిటీ సభ్యులును దీర్ఘదృష్టి కనబరచలేదు. ఈక్లిష్ట సమయమున వారు దీర్ఘదృష్టి కనబరచనందుకు ముందు తరములవారెన్నటికి వారిని క్షమింపరు’ అని సిమ్లా సభ వైఫల్యమును గూర్చి వ్యాఖ్యానము గావించుచు మాజీ మంత్రి శ్రీ వి. వి. గిరిగారు చెప్పిరి.

సిమ్లా సభలో కాంగ్రెస్‌వారు ధైర్యంగా అవలంబించిన వైఖరి దేశప్రజలందరి అభినందనమునకు పాత్రమగు కాదగి యున్నదనిన్నీ, కాంగ్రెస్ దేశమంతటి ప్రతినిధి సంస్థగాని కేవలము ఒక్క మతసంస్థ కాదని వారు ఋజువు చేసిరనిన్నీ గిరిగారనిరి. ‘జిన్నాగారు సంకుచిత మతదృష్టితో వ్యవహరించిరి. అన్ని సంఘముల వారితో కూడిన కేంద్ర ప్రభుత్వ నిర్మాణమునకు అడ్డు తగిలిరి. ఇట్టి ప్రభుత్వము నున స్వాతంత్ర్యగమ్యస్థానమునకు సాధనభూతముగా వుండెడిది. త్వరలో ప్రజాప్రతినిధి పరిషత్తు నేర్పరిచి యుండెడిది. ఈ పరిషత్తు ప్రస్తుతము నిర్లక్ష్యింపబడని సమస్యలపై నిర్ణయము గావించి భారత స్వాతంత్ర్యమున కొక రాజ్యాంగ విధానము తయారుచేసి యుండెడిది’ అని గిరిగారనిరి.

‘సభ విఫలమైనందుకు జిన్నాతో సమము, అంతకంటె యెక్కువ బాధ్యత బ్రిటనుపైనను, వేవెల్ ప్రభువు పైనను వున్నది. బ్రిటను హృదయము మూర్ఖతనిన్నీ, ఎత్తులు మాత్రమే మారినవనిన్నీ సామాన్యులు తలచుట లో తప్పేమియులేదు. లీగు తప్పతక్కిన పక్షములన్నియు పథకమును అమలుచేయ వంగీకరించినప్పుడు వేవెలు స్కీమును అమలుచేయవలసినది. తరువాత లీగు చేరుటకు తలుపుతెరిచియుంచవలసినది. ఇవన్నియు బ్రిటను అధికారమును భారతీయుల హస్తగతముచేయ నిశ్చయించుకొనలేదనిన్నీ, భారతదేశమునందలి విభేదములను (మానవ పక్షమువారివల్లనే యివి యేర్పడినవి) స్వార్థమునకు ఉపయోగింపదలచుచున్నారని స్పష్టం సూచించుచున్నవి. వేవెల్ ధైర్యంగా స్కీమును అమలుచేసియుండిన యెడల చాల బాగుగా వుండెడిది. వేవెలు కీర్తి ఆచంద్రార్కముగా వుండెడిది. అని గిరిగారనిరి.

సర్ విజయా

కాకి, జులై 14: సిమ్లాసభ వైఫల్యమునూర్చి ఆంధ్రమహాసభాధ్యక్షులగు సర్ విజయాగారు ఒక ప్రకటన గావించుచు, అనుకొన్నట్లే తోలుబొమ్మలాట సమాప్తమైనదని చెప్పుచున్నారు. ‘సభ విఫలమగుటయే మేలు. సభ జయప్రదమైన యెడల హింగువులు జిన్నాకు లోబడి యుండవలసివచ్చెడిది. భారతీయుల ప్రార్థనలను భగవంతుడు విన్నెను’ అని సర్ విజయాగారు చెప్పిరి.

కాంగ్రెసువారు రాష్ట్రములలో అధికారము స్వీకరింపవలెననిన్నీ, ఈమారు రాష్ట్రములలో యేర్పడు ప్రభుత్వములలో అన్ని పక్షములవారిని కలుపుకొనవలెననిన్నీ చెప్పుచున్నారు. ప్రభుత్వములు ప్రజలకు నూటికి నూరువంతులు మేలు చేయజాలక పోయినప్పటికి అన్నము, గుడ్డ కొరత తొలగించుటకు కొంత మేలైనను చేయవీలగునని చెప్పుచున్నారు.

క్రొత్త ఎన్నికలు జరుగవలెనని జిన్నాగారు కోరిన యెడల కాంగ్రెస్ వారు భయపడరాదనిన్నీ, ఎన్నికలు జరుగ నివ్వవలెననిన్నీ సర్ విజయాగారనుచున్నారు.

హుస్సేన్ భాయ్‌లాల్జీ

బొంబాయి, జూలై 14: సిమ్లా సభ విఫలమైనందుకు హుస్సేన్ భాయ్‌లాల్జీ యం. యల్. ఏ. (కేంద్ర) గారు సంతాపము నలిబుచ్చిరి. కేంద్ర ప్రభుత్వమును భారతీయుల పక్షము చేయుటకు వేవెల్ ప్రభువు యిచ్చయుండు యే పథకము సైనము సూచించే యెడల దానిని తాను, షియా సంఘము హృదయ పూర్వకముగా సమర్థించెదరని లాల్జీగారు చెప్పుచున్నారు.

మిశ్రమ మంత్రివర్గాలు

అ. కాళేశ్వరరావుగారి వైఖరి

బెజవాడ, జూలై 13: శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఇలా ప్రకటన చేస్తున్నారు:—

రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గాలు ఏర్పడాలని కొందరు అంటున్నారు. కాని అలాటి మంత్రివర్గాలవల్ల స్థిరపరిపాలన సుష్టుగా సాగనక్రమం ఆటంకపడి, గవర్నర్లకు, అధికారివర్గానికి ఎక్కువ అధికారం లభ్యమవటం ఇంతవరకూ అంతటా అనుభవంగా ఉన్నది.

గుంటూరులో 41 మంది ఎరెస్టు

గుంటూరు, జూలై 14: సర్కారు అనుమతిలేకుండా న్యూయార్క్ దూదిచేరాల జూదరీ వ్యాపారంచేస్తూఉన్న నాలుగు కంపెనీలను పోలీసువారు నిన్నరాత్రి ముట్టడించి సోదాచేసి రెండువేల రూపాయలు రొఖ్కంపట్టుకున్నారు. ఏజెంట్లు, బ్రోకర్లు నౌకర్లు మొత్తం 41 మందిని అరెస్టుచేసి నీలవారిని ఎరెస్టు చేశారు. టౌన్ పోలీస్ లాకప్‌లో వీరందరినీ ఉంచారు. ఇలాటి జూదం ఏడాదిగా సాగుతున్నది ఇందువల్ల కొన్నికుటుంబాలు చితికిపోయినవి.

నోటీసులు

తెనాలి డి॥ ము॥ కోర్టులో
O. S. 72/35. E. P. 260/44.

వాది: నొడుసుమూరు పద్మనాభాచార్యులు.
ప్రతివాగ్లు: సుబ్బాకాముల మోహనరాయుడు వగయిరాలు.

ఈ నెలబరులో 5-వ ప్రతివాది అయిన సుబ్బాకాముల నరసింహారావుకు హేతువు నోటీసు నిమిత్తము కోర్టువారు 24-7-1945 తేదికి వాయిదా వేసినారు. 5-వ ప్రతివాదికి ఆక్షేపణలు ఏమయిన వున్న యెడల సదరు తేదిన పగలు 10 గంటలకు సదరు కోర్టువారి యెదుట హాజరై వినవి చేసుకొనవలెను. లేనియెడల యెకస్‌పార్టి చేసెదరని యింకుమూలకముగా తెలుసుకొనేది.

తెనాలి. 9-7-45 } సి. సుబ్రహ్మణ్యశాస్త్రి, వాది వకీలు.

శ్రీకాకుళం సబ్ జడ్జి కోర్టులో
O. S. 11/41. E. P. 144/41.

వాదులు: మాడుగుల వెంకటప్పారావుగారు.
ప్రతివాదులు: కన్నేపల్లి ఆంజనేయులు వగ॥

ఈ డిక్రీలో అయివేజుగా నున్నటు వంటిన్ని విశాఖపట్నంజిల్లా నర్సన్నపేటసబ్బు డి॥ యిలాకా లింగాలవల్ల అగ్రహారం మఘరా ఖుఖారా అనే అగ్రహారం యినాం చెల్లవాని పేట గ్రామం దరోబస్తు అనగా సా 1-కి రు 128-7-6 లు శ్రీ సర్కారువారికి క్విటురెంటు వగైరాలు చెల్లే సుమారు యు 400.0 లు పరిమితి గల మెట్టు పల్లం భిరుదు నా భిరుదు ఖర్చులు వగైరాలు దరోబస్తు భూములు 20-8-1945 తేదిని పగలు 10గంటలకు॥ లో॥ వేలంకాబడునుగాన కొనదలచినవారు ఆనాటికి హాజరు కావలెనని ప్రకటన చేయడమయినది. స్థానారుపాట రు 60,000/లు అయియున్నది.

మంగు నర్సింహస్వామి,
వాదుల తరఫు ప్లీడరు.

CATARACT

Try Degon's "EYE-CURE" (Regd.) a guaranteed specific for CATARACT and all other eye-troubles. No risk. Thousands cured without operation. Safe, sure, world-wide reputed and tested. Success guaranteed Particulars free, Price Re 3/- postage A. 12
KAMALA WORKS (AP),
Panchpota BENGAL.

శుద్ధ వెండి ఎనామిల్ నగలు!

నాణ్యమైన పనితనము

గాజులు	బిడ్డలపైళ్లు	జతకు	రు 2--4-0
,,	పెద్ద ,,	జతకు	2-10-0
వెలుపు ,,	చిన్నవి ,,	జతకు	4--4-0
,, ,,	పెద్దవి ,,	జతకు	5--0-0
వంకి ,,	చిన్నవి ,,	జతకు	2--6-0
,, ,,	పెద్దవి ,,	జతకు	2-12-0
చీర పిన్నులు	ఒక్కొకటి		రు 2--8-0
తల స్లయిడులు	పెద్దవి ,,		రు 3--0-0
తల స్లయిడులు	చిన్నవి ,,		రు 2--8-0
పుంగరములు			రు 1--4-0
రిస్టు వాచి గొలుసులు			రు 6--0-0
లోలాకులు		జతకు	రు 1-12-0
,, డబుల్‌రింగ్		జతకు	2--4-0
కళ్ళ లింకులు		జతకు	2--8-0
మట్టి సుండీలు	డజన్		రు 6--0-0

పోస్టేజి వేరు. ఆర్డర్లకో అడ్వాన్సు పంపవలెను. వివరములకు:

S. AHMAD ALY,
16, Venkatachalam Lane, Madras

...“సిజర్స్ సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కొనుటలో విచక్షణగలవారందరికి అవి సంవత్సరాల నుండి అత్యంతప్రియంగా వున్నవి—“సిజర్స్” కొనకుండా వుండలేనంత మంచిసిగరెట్లని వారికి తెలుసును.

10 సిగరెట్లు 4 అణాలు

మరిన్ని స్థానికముగా గాని, రాష్ట్రీయముగా గాని పన్ను అమలువున్నచోట ఆదనపుపన్ను.

WILLS'S SCISSORS CIGARETTES

S/149

ఎందరో అధిక లాభవాంఛకులు, మీరు ఎక్కువ రేట ఇస్తే తప్ప తమ వద్ద సరకు లేదని, నటనచేయుదురు. వారిపై తక్షణమే పోలీసుకు రిపోర్టు చేయుడు. వారి దుకాణము జప్తుచేయ చేయబడును.



(భారత ప్రభుత్వపు ఇన్‌ఫర్మేషన్ మరియు బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారిచే ప్రచురింపబడినది.)